# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

శుక్రవారం

06.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకుడు

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి

నిఖార్సయిన పత్రిక

9618616110

## కాలం కరిగినా..

## తరాలు మారినా..

## నిజం ..నిజమే



వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

2026-02-18
https://www.vasthavam.com/

నవ్విపోదురుగాక మనకేంటి?

# తిట్టుకుందాం...రా

నీది అరెయ్ భాష..

నాది సన్నాసి విమర్శ

- ఎవనికి రా..జాతిపిత అనే రేవంత్ విమర్శలకు అరె సన్నాసి అంటూ కేటీఆర్ నోటికి పదును
- నేతల అరెయ్ భాషకు కొన్ని మీడియాల హైప్
- ఏపీ రాజకీయం బాటలో తెలంగాణ పాలిట్రిక్స్

"ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత" అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మాట్లాడిన రేవంత్ రెడ్డికి మంగళవారం కేసీఆర్ జన్మదినోత్సవ సందర్భంగా అదే భాషలో కౌంటర్ ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

కె.ఆర్ ఉన్నమాట

## హద్దులు దాటుతున్న మాటలు

"ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత" అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మాట్లాడిన రేవంత్ రెడ్డికి మంగళవారం కేసీఆర్ జన్మదినోత్సవ సందర్భంగా అదే భాషలో కౌంటర్ ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. "ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత?" అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ఫైటర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని.దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అంటూ కేటీఆర్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపైన విరుచుకుపడ్డారు.ఇలా ఓ సీఎంని పట్టుకుని అరెయ్.. ఒరేయ్..సన్నాసి.. శునకం అంటూ కేటీఆర్ మాట్లాడిన భాష పూర్తిగా అభ్యంతరకరం.గతంలో కూడా కేటీఆర్ తన నోటికి పలుమార్లు పదునుపెట్టడం తెల్సిందే.అయితే గడిచిన ఎన్నికల్లో ఇలాంటి మాటతీరు..కేటీఆర్ అహంకార వైఖరితోనే కారు పల్టీకొట్టిందనే విషయాన్ని మరువరాదు.కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో తన ప్రసంగాల్లో హద్దులు మీరి భాషను ఉపయోగించేవారు.ఆ విమర్శలు సత్ఫలితాలు ఇవ్వడం కన్నా నష్టాన్ని తెచ్చిపెట్టిన విషయాన్ని కేటీఆర్ గుర్తించి రానురాను తనలో రాజకీయ పరిపక్వత పెంచుకుంటూ వచ్చారు.గడిచిన ఎన్నికల్లో జరిగిన నష్టాన్ని కేటీఆర్ గుర్తెరిగి తన మాటల తీరును,తన వ్యవహారశైలిని మార్చుకుంటూ ఆకాశం నుంచి దిగి కోటరీలు..భజనపరుల భజనల నుంచి బయటపడి క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేస్తూ ప్రజలకు,కార్యకర్తలకు దగ్గర అవుతున్నట్లుగా కన్పించింది.అయితే అదంతా వట్టిదేనని నేడు తేలిపోయింది.

ఎవరికి రా..నువ్వు జాతిపితవు అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌తోపాటు ప్రభుత్వానికి తీరని డ్యామేజ్ చేసిన విషయం తెల్సిందే.రేవంత్ మాట్లాడిన తీరుపైన తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే తెలంగాణ సీఎం రేవంత్ మైకు ముందట ఉంటే సీఎం అనే విషయాన్ని మరచి ప్రతిపక్ష నేతగా మారిపోతుంటారనే విమర్శ ఉంది.తన రాజకీయ ఎదుగుదల తన నోటితోనే ముడిపడి ఉందని రేవంత్ రెడ్డి బలంగా నమ్ముతున్నట్లు ఉంది.ఎన్ని విమర్శలు వచ్చినా ఆయన వెనక్కి తగ్గడం లేదు.అదే భాష, అవే అదుపులేని విమర్శలు.దీంతో ఆయన తన ప్రతిష్టనే కాదు సీఎం కుర్చీ హోదానే దిగజార్చుతున్నారనే ఆరోపణలు స్వంత పార్టీ నుంచే బలంగా ఉన్నాయి.ఎవరెన్ని విధాలుగా అనుకున్నా రేవంత్ మాత్రం కేసీఆర్ విషయంలో అదే భాషను వాడుతుండటం దురదృష్టకరం.కేసీఆర్‌పైన విమర్శలు చేసే క్రమంలో విద్వేషపూరితమే ఉంది తప్ప ప్రజలు హర్షించేలా రేవంత్ వ్యాఖ్యలు ఉండటంలేదన్నది నూటికి నూరుశాతం నిజం.ఇదిలా ఉంటే కేటీఆర్ మళ్ళీ మంగళవారం తన నోటికి పదును పెట్టడం గమనార్హం.ఓ రాష్ట్ర సీఎంని పట్టుకుని సన్నాసి.. అరెయ్..ఒరేయ్..నీ బతుకు..శునకం అంటూ పూర్తిగా దిగజారిన భాషను ఉపయోగించడం దారుణం.ఇలాంటి వ్యవహారంతో అటు సీఎం రేవంత్ రెడ్డి ఇటు కేటీఆర్ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో అర్థం కావడం లేదు.బాధ్యత కల నేతల నోటి నుంచి వచ్చే ప్రతీ మాట సమాజంపై ప్రభావం చూపుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి మాటలు.. విమర్శలు..బూతులతో అక్కడ రాజకీయం పూర్తిగా దిగజారింది.ఇప్పుడు తెలంగాణలో కూడా ఇలాంటి రాజకీయాన్నే బాధ్యత కల నేతలు ఎన్నుకోవడం సిగ్గుచేటు.విమర్శలు చేయడం అంటే బూతులు తిట్టడం కాదనే సత్యాన్ని నేతలు గమనంలోకి తీసుకోవడం లేదు.ఇది ఇలా ఉంటే ఈ నేతలు ఉపయోగించిన బూతులను కొన్ని అగ్రశ్రేణి పత్రికలు యథాతథంగా తాటికాయంత శీర్షికలతో ప్రచురిస్తుండం ఇంకో దగుల్బాజీ వ్యవహరం.కనీసం నేతల బూతు పర్వాన్ని ఎడిట్ చేయకుండా..దొంగ అంటే దొంగ..లుచ్చా అంటే లుచ్చా అనే హెడ్డింగులతో సమాజాన్ని భ్రష్టుపట్టించే కార్యక్రమాన్ని కొన్ని మీడియాలు చేస్తున్నాయి. దురదృష్టవశాత్తు ఇలాంటి దగుల్బాజీ మీడియాలకే అక్రిడేషన్లు..కోట్లాది రూపాయల ప్రకటనలు ఇస్తూ రాజకీయ పార్టీలు పెంచిపోస్తున్నాయి.అందుకే ఈ జాడ్యం రోజురోజుకు ముదురుతోంది.ఇలా బూతుల పర్వాన్నే రాజకీయ ఎదుగుదలకు మార్గం అనుకునే నేతలను, అలాంటి రాజకీయ నేతలకు కొమ్ముకాస్తూ అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతున్న మీడియాలను పాతరేస్తేనే సమాజానికి మేలు.ఇటీవల కోవా బన్ విషయంలో ఓ చిరు వ్యాపారిని ఓ యూట్యూబ్ మీడియా ఎలా వేధించిందో చూశాం.సదరు మీడియా వ్యవహరశైలిపై ప్రజల్లో ఎలా తిరుగుబాటు వచ్చిందో చూశాం.ఇప్పుడు కూడా ఇలాంటి మురికి భాషను ఉపయోగిస్తున్న నేతలు..ఆ మురికి భాషను యథాతథంగా ప్రచురిస్తున్న మీడియాలను కూడా ప్రజలు తిరస్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఆ దిశగా ప్రజలంతా ఆలోచించాల్సిన సమయం ఇదే..

....................

మానసాని కృష్ణారెడ్డి
9618616110

## చదవండి..చదివించండి

## నిఖార్సయిన పత్రిక ..వాస్తవం

## 9618616110


వాస్తవం డెయిలీ.ఇన్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

# చెట్ల పొదల్లో సూచిక బోర్డులు



### వాహనదారులకు ఇబ్బందులు

వాస్తవం : కాటారం

కాటారం మండలం నుంచి భూపాలపల్లి వెళ్లే 353జ జాతీయ రహదారి వెంబడి ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు చెట్ల పొదల్లో కనిపించకుండా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రహదారి పక్కన పెరిగిన చెట్లు, పొదలు బోర్డులను పూర్తిగా కప్పివేయడంతో దారి సూచనలు స్పష్టంగా కనిపించడంలేదు. దీంతో ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ఎటు వెళ్లాలో అర్థం కాక గందరగోళానికి గురవుతున్నారు.రాత్రి వేళల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోందని వాహనదారులు చెబుతున్నారు.దారి తెలియక కొంతమంది ముందుకు వెళ్లి మళ్లీ వెనక్కి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొన్నిచోట్ల వాహనాలు అకస్మాత్తుగా ఆగడం వల్ల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి పక్కన ఉన్న చెట్లు, పొదలను తొలగించి సూచిక బోర్డులు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గోదావరి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేస్తాం



రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

వచ్చే సంవత్సరం జూన్ ప్రారంభంలో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఘాట్ ల నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు సమగ్ర డి పి ఆర్ తయారు చేయనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి వెల్లడించారు. మున్సిపల్, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, కార్పొరేటర్లు, కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆయన గోదావరి ఖని పుష్కర ఘాట్, మల్యాపూర్ శివారు, సింగరేణి ఇన్ టేక్ వెల్, గోలివాడ, జనగామ తదితర చోట్ల గోదావరి నది తీరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల సందర్భంగా పుష్కర స్నానానికి రామగుండానికి రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాదిగా విచ్చేసే భక్తులు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారని అన్నారు. ఈ మేరకు డి పి ఆర్ తయారు చేయడానికి ఆయా ఇంజనీర్లతో కలిసి గోదావరి నదీ తీర ప్రాంతాలను సందర్శించడం జరుగుతున్నదని అన్నారు. ఏడాది కన్నా ముందే ప్రతిపాదనలు తయారుచేసి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించి పుష్కరాల ప్రారంభానికి ఆరు నెలల ముందే అవసరమైన సౌకర్యాలన్నీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , పలువురు కార్పొరేటర్లు ,నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,డి ఇ ఇ లు షాభాజ్ ,జమీల్,చంద్రమౌళి,టి పి ఎస్ నవీన్,నీటి పారుదల శాఖ డి ఇ శరత్ బాబు,నాయకులు సింగరేణి శ్రీనివాస్, ఎస్ కె కన్సల్టెన్సీ ప్రతినిధి రంగారెడ్డి ఉన్నారు.

# పేదోడి కళ్ళల్లో సంతోషం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తాం

మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

పేదవాడి కళ్ళల్లో సంతోషం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా,అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరీ చేస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు.గురువారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్లో ఇందిరమ్మ ఇంటిని గృహప్రవేశం చేయించిన సందర్భంగా ఆయన ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి,నేతలు ఉడేశీ సారిక శ్రీనివాస్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ షరీఫ్తో కలిసి మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గానికి 35 వందల ఇండ్లను మంజూరు చేయగా, అందులో 80 శాతం లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సైతం లబ్ధిదారుల ఆర్థిక ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని వెంట వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. సొంత స్థలం ఉన్న నిరుపేదలు నేరుగా తమను సంప్రదిస్తే ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని పేర్కొన్నారు.అంతేగాకుండా ప్రతి పేదకి రేషన్ కార్డు మంజూరి చేయడంతో పాటు సన్న బియ్యం అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు.ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం రూ 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా,రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500లకే వంట గ్యా స్ సిలిండర్ వంటి పథకాలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తోందని అన్నారు. గజ్వేల్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత మేర నిధులు సాధిస్తూ వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నేతలు నాయిని యాదగిరి,గుంటుకు శ్రీనివాస్,నక్క రాములు గౌడ్, సమీర్,గాడిపల్లి శ్రీనివాస్,రామరాజు,గుండు లక్ష్మణ్, నేత నాగరాజు,సురేష్ పాల్గొన్నారు.

# త్వరలో వీ-హబ్ ప్రారంభం

### రంగంపల్లి లోని వీ-హబ్ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ కేంద్రం ను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ వీ-హబ్ కేంద్రం నూతన భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయని,వీ-హబ్ నిర్వహణకు అవసరమైన ఫర్నీచర్ కూడా వచ్చిందని అన్నారు.వీ-హబ్ కేంద్రం ద్వారా జిల్లాలోని వివిధ మహిళలకు వ్యాపార రంగంలో అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.వీ-హబ్ కేంద్రం ను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ.కాళిందిని, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



మర్యాక్ : వాస్తవం

మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పాములపర్తి తిర్మల్ రెడ్డి పాల్గొని కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు.లబ్ధిదారులు వల్లకట్ల మమత--సురేష్, గాడిపల్లి తరభాయి ఇంటి నిర్మాణానికి సంబంధించిన భూమి పూజను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తిర్మల్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో దేగల నర్సింలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్ష్మణ్, దేగల స్వామి, లెక్కల సాయిలు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### మల్లన్న విగ్రహ ప్రతిష్టపన

# వారోత్సవాలు ప్రారంభం




వాస్తవం : ముప్కాల్

నిజామాబాదు ముప్కాల్ మండలం వెంచిర్యాల్గ్రామంలో శుక్రవారం రోజు నుండి ఈ నెల 15వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ బండారి మల్లన్న విగ్రహ ప్రతిష్టపన వారోత్సవాలు జరుగుతాయని యాదవ సంఘం పెద్దలు గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు, గ్రామస్తులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు..

### అంతర్గాం గోదావరి నది పుష్కర ఘాట్‌ను సందర్శించిన

# నగర మేయర్ మహంకాళి స్వామి

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గం గోదావరి నది తీరాన జరిగే అటువంటి పుష్కర ఘాటును రామగుండం శాసనసభ్యులు ఆదేశాల మేరకు నగర మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య సందర్శించడం జరిగింది . ఈ సందర్భంగా నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జూన్ లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకొని ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు ఘాట్‌ల నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు సమగ్ర డి పి ఆర్ తయారు చేయనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి వెల్లడించారు.మునిసిపల్,నీటి పారుదల శాఖ ఇంజనీర్లు,కార్పొరేటర్లు,కన్సల్టన్సీ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆయన అంతర్గాం గోదావరి నది ,గోదావరి ఖని పుష్కర ఘాట్, మల్కాపూర్ శివారు , సింగరేణి ఇన్ టేక్ వెల్, జనగామ తదితర చోట్ల గోదావరి నదీ తీరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాలకు ఒక సారి వచ్చే పుష్కరాల సంధర్భంగా పుష్కర స్నానానికి రామగుండం కు రాష్ట్రశీ నలుమూలల నుండి లక్షలాదిగా విచ్చేసే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎం ఎల్ ఎ ఆదేశించారని అన్నారు. ఈ మేరకు డి పి ఆర్ తయారు చేయడానికి ఆయా ఇంజనీర్లతో కలిసి గోదావరి నదీ తీర ప్రాంతాలను సందర్శించడం జరుగుతున్నదని అన్నారు. ఏడాది కన్నా ముందే ప్రతిపాదనలు తయారుచేసి ఎం ఎల్ ఎ ఆద్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించి పుష్కరాల ప్రారంభానికి ఆరు నెలల ముందే అవసరమైన సౌకర్యాలన్నీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. అనంతరం పుష్కర ఘాటుల నిర్మాణంపై ఎస్కే కన్సల్టెన్సీ రూపొందించిన మ్యాప్ను నగరపాలక సంస్థ కార్యాలయంలో పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , వివిధ గ్రామాల సర్పంచులు దారవేణి జ్యోతి- పరమేష్, ఆంగోతు రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్రు హనుమాన్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉరిమెట్ల రాజలింగం, గజ్జల నాగరాజ్ సింగం కిరణ్ గౌడ్ మాజీ ఎంపిటిసి గౌడ సంఘం అధ్యక్షులు కోల రామ్మూర్తి గౌడ్, పూదారి సత్తయ్య గౌడ్, కంపెల్లి సంతోష్ ,గీట్ల శంకర్ రెడ్డి, గొర్రె చందు, మాజీ ఎంపీటీసీ సత్యం ,గోలివాడ శ్యామ్, నక్క రాజ్ కుమార్, కార్పొరేటర్లు ధూళికట్ట సతీష్, నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , డిప్యూటీ కమిషనర్





నాయిని వెంకట స్వామి,డి ఇ ఇ లు షాభాజ్,జమీల్, చంద్రమౌళి,టి పి ఎస్ నవీన్,నీటి పారుదల శాఖ డి ఇ శరత్ బాబు,నాయకులు సింగరేణి శ్రీనివాస్,ఎస్ కె కన్సల్టెన్సీ ప్రతినిధి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెండింగ్ సిఎంఆర్ రైస్ బకాయిల పై సంబంధిత రైస్ మిల్లర్లకు హెచ్చరిక**

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి





గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెండింగ్ సిఎంఆర్ రైస్ బకాయిల పై డిసిపి రాం రెడ్డి,అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అనేక సార్లు గడువు ఇచ్చినప్పటికీ సిఎంఆర్ లక్ష్యం మేరకు బియ్యం ఇవ్వని రైస్ మిల్లర్లకు విధించిన జరిమానా రుసుము శనివారం నాటికి చెల్లించాలని లేనిపక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఖరీఫ్,రబీ సీజన్ సంబంధించి రికార్డుల మీద ఉన్న ధాన్యం మిల్లులు లో కనిపించడం లేదని,దీనికి సంబంధించి మిల్లర్ల నుంచి ధాన్యానికి సంబంధించిన బకాయిలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు.బకాయిలు చెల్లించని మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు బ్లాక్ లిస్టులో పెడతామని కలెక్టర్ హెచ్చరించారు. డిఫాల్టర్లుగా గుర్తించడం విలువలకు సంబంధించి ఓనర్లు,డైరెక్టర్,లీజు దారులు,కుటుంబ సభ్యుల ఆస్తులపై లావాదేవీలు జరగకుండా కట్టడి చేస్తామని అన్నారు.డిసిపి రాంరెడ్డి మాట్లాడుతూ,రైస్ మిల్లర్లు డిఫాల్టర్లుగా మారితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని,అనవసరంగా జైలుకు వెళ్ళాల్సి వస్తుందని,అటువంటి పరిస్థితి తెచ్చుకోకుండా బకాయిలు సకాలంలో చెల్లించాలని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఎసిపి రమేష్ పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,రైస్ మిల్లర్లు,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

### వాహనదారులకు కంటి

## వినికిడి వైద్య పరీక్షలు

**బాల్కొండ ఉమ్మడి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో**



వాస్తవం : ముప్కాల్

నిజామాబాదు జిల్లా సీపీ ఆదేశాల మేరకు బాల్కొండ ఉమ్మడి పోలీసు శాఖ, లయన్స్ క్లబ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రోజు ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ లో వాహనదారులకు, ప్రయాణికులకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అదేవిధంగా వినికిడి శబ్దం తదితర చికిత్సలను నిర్వహించారు. జాతీయ రహదారిపై నడిపే బారి వాహనాల డ్రైవర్ లకు, ఇతర వాహనదారులకు రోడ్డు భద్రత కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పోలీసులు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ బారి వాహనాలు నడిపే వారి చూపు స్పష్టంగా, వినికిడి లోపం లేకుండా ఉంటే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు వీలుంటుందన్నారు. కార్యక్రమంలో బాల్కొండ, మెండోరా, ముప్కాల్ ఎస్ఐ లు శైలందర్, సుహాసిని, కిరణ్ పాల్, ఏఎస్సై గంగారాం, పోలీసు సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి**

వాస్తవం : జగదేవపూర్



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో ఇందిర నిర్మాణ పనులను పరిశీలించారు.నూతనంగా మంజూరైనా సరదాగాని సంపతి, పోచయ్య ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొదటి విడతలు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనుల్లో అలసత్వం వహించరాదని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఇల్లు పూర్తయిన వాటిని త్వరలోనే గృహప్రవేశం కార్యక్రమం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మోహినిద్దీన్,ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి నరేందర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బిక్షపతి, నాయకులు రాజు,మహేష్,వెంకట్,రమేష్, బాబు పాల్గొన్నారు.



# కేతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవి అప్పగించాలి

**మాజీ ఎంపీపీ జాడి యేసయ్య**

**వాస్తవం : జైపూర్**

కేతనపల్లి మున్సిపాలిటీలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ చైర్మన్ పదవిని బేషరత్‌గా అప్పగించాలని మాజీ ఎంపీపీ, టీఆర్ఎస్ నాయకులు జాడి యేసయ్య డిమాండ్ చేశారు. జైపూర్‌లో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ పార్టీతో కలిసి టీఆర్ఎస్ పార్టీ పోటీ చేసి మొత్తం 22 వార్డుల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుందని తెలిపారు. అందులో 14 మంది కౌన్సిలర్లు గెలుపొందడం ద్వారా స్పష్టమైన ఆధిక్యం సాధించామని పేర్కొన్నారు. ఈ క్రమంలో మెజారిటకి అనుగుణంగా టీఆర్ఎస్--సిపిఐ కూటమికి చెందిన సభ్యులే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నిక కావాల్సి ఉంటుందని ఆయన అన్నారు. అయితే ఈ ప్రక్రియను సజావుగా కొనసాగనీయకుండా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. అనవసరమైన ఉద్రిక్తతలు సృష్టించి మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ సహా పలువురు నాయకులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తూ, మంత్రి వివేక్ వెంకటస్వామి కుటిల రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయించడం సరికాదని అన్నారు. కాకా వెంకటస్వామి కుమారుడిగా సౌమ్య స్వభావం కలిగిన నాయకుడిగా పేరుగాంచిన మంత్రి వివేక్ వెంకటస్వామి కూడా ఇలాంటి రాజకీయాలకు పాల్పడుతున్నారా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవు తున్నాయని యేసయ్య పేర్కొన్నారు. ప్రజా తీర్పును గౌరవించి దానికి అనుగుణంగా వ్యవహరించాలని, లేకపోతే ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేసే పరిస్థితి వస్తుం దని హెచ్చరించారు. చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వివేక్ వెంకటస్వామి నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సమస్యల పరిష్కారం, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా కోరుతున్నట్లు జాడి యేసయ్య తెలిపారు.



# వినియోగ దారుల హక్కుల పై చైతన్య సదస్సు

**వాస్తవం : మోత్కూర్**

ప్రపంచ వినియోగదారుల హక్కుల దిన వారోత్సవాల సందర్భంగా గురువారం మోత్కూరు లోని మండల మహిళ సమైక్య భవనంలో జరుగుతున్న స్టార్టప్ విలేజ్ ఎంటర్ ప్రైమర్ ప్రోగ్రాంలో పాల్గొన్న మహిళల సమావేశంలో వినియోగదారుల హక్కులు బాధ్యతలపై చైతన్య సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య వినియోగదారులకు హక్కులపై అవగాహన కల్పిస్తూ ప్రతి వినియోగదారుడు వస్తువు కొనేముందు వస్తువుపై ముద్రించిన సమాచారం పూర్తిగా చదివి రషీద్ పొందాలన్నారు వస్తువు కొనేటప్పుడు బరువు ఎంఆర్పి రేటు సరిచూసుకోవాలని వస్తూ నాణ్యత పరిశీలించుకోవాలని కోరారు ఎలక్ట్రానిక్ వస్తువులు కొనేటప్పుడు వారంటీ గ్యారెంటీ కార్డులు బిల్లుతోపాటు పొందాలని సూచించారు. ఒకవేళ వస్తువు నాణ్యత లేక చెడిపోయి నష్టపోతే వినియోగదారుడు కన్స్యూమర్ కోర్టుకు ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చని తెలిపారు .తూనికల కొలతల్లో తేడాలు ఆహార పదార్థాలు నాణ్యత లోపించిన సేవా లోపాలు జరిగిన ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారుల నిర్లక్ష్యంపై ఆయా శాఖల అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీఎంలు ఫకీరు. కేపీ రాజు. జిల్లా మహిళసమాఖ్య అధ్యక్షురాలు రేణుక మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు శైలజ కోఆర్డినేటర్ లో డే భాస్కర్ వినియోగదారుల మండల ప్రతినిధి పల్లపు సాయిపాల్గొన్నారు. పోచం సోమయ్య క్యాట్కో కార్యదర్శి.



### వీరాపూర్ ట్యాంక్ ప్రాజెక్ట్ భూసేకరణ స్థలాన్ని

# పరిశీలించిన సబ్ కలెక్టర్



**వాస్తవం : కాటారం**

కాటారం మండలం వీరాపూర్ ట్యాంక్,గారేపల్లి పైప్‌లైన్ భూసేకరణ (ఎల్‌ఏ) స్థలాన్ని సబ్ కలెక్టర్ గురువారం సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగాభూసేకరణకు సంబంధించిన పెండింగ్ అంశాలు, రైతులకు ఎదురవుతున్న సమస్యలు,పరిహారం చెల్లింపుల ప్రక్రియ తదితర విషయాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూసేకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. అలాగే భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి ప్రాజెక్ట్ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూసేకరణలో భాగంగా రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలను కూడా తెలుసుకున్నారు. అధికారులుగ్రామ ప్రజలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ పరిశీలనలో సాగునీటి శాఖ అధికారులు,సంబంధిత సిబ్బంది,గిర్దావర్ సర్వేయర్,గ్రామ ప్రతినిధులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాటారంలో 99 రోజుల కార్యాచరణపై అధికారుల సమీక్ష

**వాస్తవం : కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలుపై కాటారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండల స్థాయి సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు విధి విధానాలపై అధికా రులు విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించా రు. ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, వా టి అమలు విధానం, బాధ్యతలపై అధికారులకు వివరా లు అందించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథ కాలపై అవగాహన కల్పించి వాటిని సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశంలో సూచించారు. ఈ స మావేశంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.







జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి యువకుల ఆర్థిక సహాయం



వాస్తవం : కాటారం

కాటారం మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన కాసర్ల రాజమల్లు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న గ్రామంలోని యువకులు, దాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించారు. రాజమల్లు చికిత్స ఖర్చులకు తోడ్పాటుగా గ్రామ యువకుల సమన్వయంతో విరాళాలు సేకరించారు. యువకుల సహకారంతో ఇప్పటివరకు మొత్తం రూ. 10,500 సేకరించబడింది. సేకరించిన ఆ మొత్తాన్ని రాజమల్లు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కష్టకాలంలో తోడుగా నిలిచిన గ్రామ యువకులు, దాతలకు బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని, అవసరమైన వారికి సహాయం అందించేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సోదారి శంకర్ఆ రాజేందర్,ఐలి తిరుపతి,ఐంపల్లి శంకరయ్య, ఎం.డి.ఫైజీ,ముద్రకొల్ల కరుణాకర్,ముద్రకొల్ల సుధాకర్, నరిగె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ప్రారంభం కాకపోతే గొల్లపల్లి బస్టాండ్‌లో ధర్నా

## సర్పంచ్ కొండ రమేష్

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలంలో నెలరోజులుగా ఇసుక పర్మిషన్లు ఇవ్వకపోవడంతో ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భవనాలు, ప్రైవేట్ ఇండ్ల నిర్మాణాలు నిలిచిపోయాయని గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులలో ఇసుకకు అనుమతులు ఇవ్వకపోతే గొల్లపల్లి బస్టాండ్ వద్ద గ్రామస్తులు, నాయకులతో కలిసి ధర్నా నిర్వహిస్తామనిహెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా మండలంలో ఇసుక అందుబాటులో లేకపోవడంతో ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులు,కాంట్రాక్టర్లు,ప్రైవేట్ ఇండ్ల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పలుమార్లు మండల తహసీల్దార్‌కు విన్నవించినా అధికారులు "రేపు, మాపు" అంటూ కాలం గడుపుతున్నారనిమర్శించారు. ఇసుక అందుబాటులో లేకపోవడంతో అనేక మంది డీడీలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బొప్పాపూర్ హైస్కూలు సందర్శనకు వచ్చిన జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.అలాగే ఇసుక మాఫియా అధిక ధరలకు ఇసుక విక్రయిస్తున్నారని ఆరోపించారు. గతంలో గొల్లపల్లికి రూ.2000కి లభించిన ఇసుక ఇప్పుడు అధికారుల అండదండలతో రూ.3000 నుంచి రూ. 4000 వరకు అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు గ్రామానికి స్కేలు ప్రకారం ఇసుక సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని,లేకపోతే గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపడతామనితెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబు దంపతుల

# వివాహ వార్షికోత్సవం సందర్భంగా పూజలు



వాస్తవం : కాటారం

ఐటీ,భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కాటారం పట్టణంలోని స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా పూజలు చేసి దంపతుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కోరుతూ ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ దంపతులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం వారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రజాసేవలో ముందుండాలని, మరిన్ని వివాహ వార్షికోత్సవాలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు ఆంగోతు సుగుణ, ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిర్మాల సమ్మయ్య, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మంథని నియోజకవర్గ యువజన అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం సప్న, ఏఎంసీ వైస్ చైర్మన్ చీనాలా బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు తిరుపతి రావు, రమేష్, రాజారామ్ నాయక్, రామకృష్ణ, ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి, వార్డ్ సభ్యుడు పసుల మొగిలి, కో–ఆప్షన్ మాజీ సభ్యుడు అజీజ్, నాయకులు కోట్టే ప్రభాకర్, కామిడి వెంకట్ రెడ్డి, గంగిరెడ్డి లచ్చి రెడ్డి, ఆత్మకూరి కుమార్, గజ్జల కిషోర్, దోంగిరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190




## రాజుపేట గ్రామంలో

# బోరు మోటర్ పంప్ సెట్ ప్రారంభం



వాస్తవం : గంభీరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో మంచినీటి సమస్య తీర్చేందుకు ఎంపీటీసీ నిధులతో సింగిల్ ఫేజు బోరు మోటర్ పంప్ సెట్ ను గురువారం రోజున రాజుపేట గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లతో కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ, గ్రామంలోని నీటి ఎద్దడిని త్రాగు నీటి సమస్యను తీర్చాలని సింగల్ ఫేస్ పంప్ సెట్‌ను మంజూరుచేయాలని రాజుపేట గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎంపీటీసీ నిధులతో ఈ బోరు మోటర్ పంప్ సెట్‌ను మంజూరు చేయడం జరిగిందని పర్శ హన్మాండ్లు తెలిపారు. త్రాగు నీటి సమస్య తీర్చేందుకు మంజూరు చేసి ప్రారంభించిన పర్శ స్నేహలత హన్మాండ్లు కు మహిళలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకతి శిరీష నరేష్,ఉపసర్పంచ్ బండి రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ అల్లే రాజం,వార్డు సభ్యులు దిడ్డి నవీన్,అల్లే సత్యం,ముడికే సురేష్,కాంగ్రెస్ నాయకులు దిడ్డి నవీన్,అల్లే రాజయ్య,రాజు,ముడికే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన కరువు భత్యం

# అమలు చెయ్యాలి



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణ్ చందా మండల్ వడ్యాల్ బీడీ ఫ్యాక్టరీలో గురువారం రోజున తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్‌యూనియన్ ఆధ్వర్యంలో పెరిగిన కరువు బత్యం (వి డి ఏ) అమలు చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి బీడీ కార్మికులకు కరువు బత్యం అమలు చేయాలని వీడిఏ పాయింట్లు 55 పెరిగినవని పాయింట్‌కు పది పైసల చొప్పున ఐదు రూపాయల 50 పైసలు పెరిగిందని,పేర్కొన్నారు.1000 బీడీకి పెరిగిన కూలిరేటు కలుపుకొని రూ 268–31 పైసలు అదనంగా అమలు చేయాలని పెరిగిన కరువు భత్యం కలుపుకుంటే 1000 బీడీకి కూలి రేటు 268–31 పైసాలు అమలు చేయాలని, బీడీ ప్యాకర్లు ప్రతి రోజు ఐదు రూపాయల 50 పైసలు కలుపుతారని, నెలసరి ఉద్యోగులకు నెలకు 165 రూపాలు అమలు అవుతాయని తెలియజేశారు. పెరిగిన (విడిఏ) కరువు బత్యం ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అమలు చేయాలని బీడీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గంగన్న సాయన్న. కిషన్.శంకర్. శారద. గంగమని.పాల్గొన్నారు.

# పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
ఐడీఓసీలో పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథం ప్రారంభం

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు టీ ఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమ లో భాగంగా పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు.మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి ఆరు సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు.




మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు.ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో సెస్ ఎండీ బిక్షపతి, డీఈ అంజయ్య,డీఈ మునీందర్ రెడ్డి, ఏడీఈ లక్ష్మీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వాస్తవం: ధర్మసాగర్

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల్లోకి ప్రజల జీవన శైలి, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా జరిగే నేరాలు,రౌడీ షీటర్లు,అనుమాని తులు, పోలీస్ అధికారులు,సిబ్బంది పనితీరు,బీట్లు, పెట్రోలింగ్,రికార్డుల నిర్వహణ పై స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు,పెండింగ్ కేసులు,నిందితుల



అరెస్ట్ కు సంబంధించి రికార్డులను సీపీ పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని,విధి నిర్వహణలో అలసత్వంతో వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని,ముఖ్యంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలియజేసారు.పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డితో పాటు,ఎస్. ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రామ్ నగర్‌లో

# మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్



వాస్తవం : జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని రామ్ నగర్ గ్రామంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల భాగంగా రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ, ఆయిల్ ఫెడ్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, అధిక ఆదాయం సాధించే అవకాశాలు మరియు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు గురించి వివరించారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేపట్టడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ వేదాంతం శ్రీకాంత్ రైతు తన 3 ఎకరాల పొలంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జగదేవ్‌పూర్ మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ మండలంలో ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని, ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ రజిత మల్లేశం,ఉప సర్పంచ్ శ్రీ మధు, మండల వ్యవసాయ అధికారి వసంతరావు,ఉద్యాన శాఖ అధికారి సౌమ్య,ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శరణ్య, కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో

# ప్రారంభమైన శివకళ్యాణ మహోత్సవాలు

వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శివకళ్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఈ దేవస్థానంలో జరుగుతున్న శివకళ్యాణ వేడుకలను ఆలయ విస్తరణ పనుల నేపథ్యంలో ఆలయ అర్చకులు,వేద పండితులు ఏకాంతంగా నిర్వహిస్తున్నారు.ఉదయం స్వస్తి పుణ్యాహావాచనం, అంకురార్పణ, దేవతా ఆహ్వానం, చండీ ప్రతిష్ఠ వంటి పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని శివార్చన వేదికపై స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. అలాగే ఆదివారం




సాయంత్రం రథోత్సవం ఘనంగా నిర్వహించబడును, సోమవారం అవబృతం,ఏకాదశ ఆవరణాలతో శివకళ్యాణ మహోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్. రమాదేవి యాగశాలను సందర్శించి అర్చకులు, వేద పండితులకు వర్ని సమర్పించారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన శిక్షణ కార్యక్రమం

వాస్తవం : జగదేవపూర్

జగదేవ్‌పూర్ మండలంలోని నిర్మల్ నగర్ గ్రామంలో నేడు ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించే శిక్షణ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందే విధానాల గురించి, యువ ప్రకృతి సేద్య రైతు శ్రీనాథ్, గొల్లపల్లి గారు రైతులకు వివరించారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయన ఎరువులు, పురుగుమందులు లేకుండా పంటలను సాగు చేయడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని, పంటల దిగుబడి కూడా దీర్ఘకాలంలో పెరుగుతుందని తెలిపారు. రైతులు జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు.అలాగే పంటలలో అంతర పంటలు వేసుకోవడం, పశువుల ఆధారిత వ్యవసాయం ప్రాముఖ్యత, మట్టి ఆరోగ్యాన్ని కాపాడే విధానాలపై రైతులకు వివరించారు. రైతులు ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జగదేవ్‌పూర్ వసంతరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో ప్రయోజనకరమని,ప్రతి రైతు ఈ పద్ధతులను తనకున్న కొద్ది భూమిలోనైనా అనుసరించి నేల ఆరోగ్యాన్ని, అలాగే వినియోగదారుల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ నగర్ గ్రామానికి చెందిన సర్పంచ్ శ్రీ పద్మారావు, ఉప సర్పంచ్ యాదగిరి, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మమత,వ్యవసాయ విస్తీర్ణ అధికారి శరణ్య,సిఆర్పి రాచకొండ లలిత,అభ్యుదయ రైతు కిష్టయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# న్యాయ నిర్మాణ్ భవన్‌కు శంకుస్థాపన

### అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు

వాస్తవం : సిరిసిల్ల




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవన సముదాయానికి శ్రీకారం జరగనుంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకోనున్న న్యాయస్థాన భవనానికి ఈ నెల 7 న ఉదయం 10 గం .లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ గురు వారం వెల్లడించారు.రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హై కోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయ మూర్తి జస్టిస్ ఎన్ తుకారాం జి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. వీరితోపాటు జస్టిస్ పి శ్యామ్ కోసి, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి,జస్టిస్ వేణు గోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ జె శ్రీనివాస్ రావు, జస్టిస్ నందికొండ నర్సింగరావు తదితరులు హాజరవు తున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలో అధికార అనధికార ప్రముఖులు న్యాయవాదులు న్యాయస్థానం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# బాగోతల గురువు బబ్బూరి చంద్రమౌళి అకాల మృతి


మార్కుక్ : వాస్తవం



మండల పరిధిలోని చేబర్తి గ్రామాని కి చెందిన ప్రముఖ బాగోతల గురువు బబ్బూరి చంద్రమౌళి (56) అకాలమరణం స్థానిక కళారంగానికి తీం ని లోటుగా మారిం ది.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం మధ్యాహ్నం కన్నుమూశారు.ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే గ్రామస్తులు, కళాకారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. చిన్ననాటి నుంచే జానపద, పౌరాణిక కళారూపాలపై ఆసక్తి పెంచుకున్న చంద్రమౌళి బాగోతాల్లో గురువుగా ప్రత్యేక గుర్తింపు పొందారు.ముఖ్యంగా ఎల్లమ్మ ఆటలో పరశురాముని వేషధారణలో ఆయన చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకునేవి.ఆయన వేషధారణ, సంభాషణ తీరు,భావప్రకటనలో ఉన్న ప్రత్యేకతతో గ్రామీణ ప్రాంతాల్లో మంచి పేరుప్రఖ్యాతలు సంపాదించారు. అలాగే సమ్మక్క--సారక్క బాగోతం, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి భాగవతం వంటి పౌరాణిక ప్రదర్శనల్లో గురువుగా వ్యవహరిస్తూ అనేక మంది యువ కళాకారులకు శిక్ష ణ ఇచ్చారు.గ్రామీణ సంస్కృతి,సంప్రదాయ జానపద కళలను పరిరక్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.చేబర్తి గ్రామంలో బాగోతాలం టేనే బబ్బూరి చం ద్రమౌళి అనే ముద్ర పడేలా ఆయన కళాసేవలు నిలిచాయి.చంద్రమౌళి మృతి పట్ల గ్రామ పౌరాణిక కళాకా రులు,గ్రామ పెద్దలు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కళాసేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.గ్రామీణ జానపద కళారూపాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు.

# ఓరుగల్లు నుంచి ఢిల్లీకి వేం నరేందర్ రెడ్డి

వాస్తవం :శేర్లింగంపల్లి



హార్దిక శుభాకాంక్షలు తెలిపిన అనిల్ కుమార్ యాదవ్ బృందం.తెలంగాణ రాష్ట్ర నుంచి ఖాళీ అయిన రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించింది పార్టీ అధిష్టానం.ముందుగా ఒక స్థానానికి అభిషేక్ మను సింఘ్వీ పేరును ప్రకటించగా రెండోవ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. అయితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుడు చిరకాల మిత్రుడు వేం నరేందర్ రెడ్డి పేరును ఖరారు చేయడంతో ఉత్కంఠ తెరపడింది. చేవెళ్ల, మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గల ఇంచార్జ్‌గా శాసన సభ ఎన్నికలలో వేం నరేందర్ రెడ్డి పాత్ర కీలకంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన నేతగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మిన ఆత్మబంధువు గా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ అధికారం దిశగా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకెళ్లడంలో రేవంత్ రెడ్డి మార్క్ రాజకీయం కనిపించింది.అనేక రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ వేం నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రతిపాదించి నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డిని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ప్రత్యేకంగా వేం నరేందర్ రెడ్డి నివాసంలో కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతాయని అన్నారు. భారతదేశ రాజ్య పాలన బాధ్యతలు కాంగ్రెస్ పార్టీకి అప్పగించడానికి ప్రజలు సమయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. అగ్రరాజ్య అమెరికా అధ్యక్షుడికి నరేంద్ర సరెండర్ అయ్యాడని అది దేశ సమగ్రతకు విఘాతం అని అన్నారు. తెలంగాణ గడ్డ నుంచి ఢిల్లీ పార్లమెంట్ లోకి వేం నరేందర్ రెడ్డి ప్రాతినిధ్యం వహించడంతో దేశంలో "రెర్ " మార్క్ రాజకీయానికి తొలి అడుగు పడింది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి మరో సారి అధికారంలోకి వస్తారని, దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ ప్రధాని పీఠాన్ని అధిష్టిస్తారని తన ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు కాంప్రమైజ్డ్ పీఎం ని దేశం చూసింది ఇకపై పోరాడే సత్తా ఉన్న వీరుడిని దేశం ప్రధానిగా చూడబోతుందని జోస్యం చెప్పారు.

## ప్రమాదకరంగా ఉన్న బావిని పూడ్చండి

### జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎర్రగుంట కట్టను ఆనుకొని పురాతన బావి ఉన్నది. బావి యొక్క దరి కూలడం వలన కట్టకు గండి పడే అవకాశం ఉన్నందున అటు నుంచి పోయే రైతులకు, కూలీలకు చాలా ప్రమాదంగా మారింది. ఇది పరిశీలించిన మండల కేంద్రంలోని జనసేన పార్టీ నాయకులు మండల తాసిల్దార్ హరిప్రసాద్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్,మండల నాయకులు గిలకత్తుల వెంకన్న గౌడ్, గంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం



వాస్తవం : మోత్కూర్

ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు,మౌలిక సదుపాయాలను అంచనా వేయడానికి ప్రభుత్వము ఏర్పాటు చేసిన ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందము గురువారము మోత్కూరు మండల వనరుల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి శ్రీ సత్యనారాయణ గారి సమక్షంలో తనిఖీ చేసింది. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ టి.రవి కిరణ్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలల పనితీరుపై ప్యానల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు,పాఠశాల పరిసరాల పరిశుభ్రత, క్రీడలు, లైబ్రరీ నిర్వహణ,ఉపాధ్యాయుల డైరీలు,లెసన్ ప్లాన్స్,ఎఫ్ ఎల్ ఎన్,ఉపాధ్యాయుల హాజరు, స్టాక్ రిజిస్టర్లు,మధ్యాహ్న భోజన పథకం అమలుతదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు వనం వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి,పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణాదేవి ఉపాధ్యాయులు లలిత,సౌజన్య,రాములు,మల్లేశం పాల్గొన్నారు.




# వేములవాడ శివకళ్యాణ మహోత్సవాలు

వాస్తవం: వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గురువారం శివక ళ్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ శి వకళ్యాణ వేడుకలను ఆలయ విస్తరణ పనుల నేపథ్యంలో ఆలయ అర్చకులు,వేద పండితులు ఏకాంతంగా నిర్వహి స్తున్నారు. ఉదయం స్వస్తి పుణ్యాహవాచనం, అంకురార్పణ,దేవతా ఆహ్వానం,చండీ ప్రతిష్ఠ వంటి పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని శివార్చన వేదికపై స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. అలాగే ఆదివారం సాయంత్రం రథోత్సవం ఘనంగా నిర్వహించాబడును, సోమవారం అవబృతం, ఏకాదశ ఆవరణాలతో శివకళ్యాణ మహో త్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్ రమాదేవి యాగశాలను సందర్శించి అర్చకులు, వేద పండితులకు వర్ని సమర్పించారు.

## గుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు

# వివేక్ వెంకటస్వామికి ఆహ్వానం

**మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, దేవస్థానం ప్రతినిధులు**

**మార్చి 8 నుంచి 19 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గుట్టలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మార్చి 8 నుంచి మార్చి 19 వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని దేవస్థానం ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, దేవస్థానం చైర్మన్ బి. రంగాచారి, శ్రీ పల్లెర్ల రవీందర్,కార్యనిర్వహణ అధికారి సహాయకుడుసుధాకర్,రిటైర్డ్ ఉప ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, పురోహితులు గోపాలకృష్ణ శర్మ కలిసి మంత్రిని మర్యాద పూర్వకంగా కలుసుకుని బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రం,ప్రసాదం అందజేశారు. బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగాతెలిపారు.

# ఇన్స్పైర్ మానక్ అవార్డుకి మందమర్రి విద్యార్థి ఎంపిక


**టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.జె.సి బి,మంచిర్యాల**

**విద్యార్థి రామ్ చరణ్ ప్రతిభ**

వాస్తవం : మందమర్రి



మంచిర్యాల జిల్లాలో..విజ్ఞాన,సాంకేతిక రంగంలో విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మానాక్ అవార్డు 2025-26కు టి.జి. ఎస్.డబ్ల్యూ.ఆర్.జె.సి బి,మంచిర్యాల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ముప్పిడి రామ్ చరణ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మందమర్రి పట్టణానికి చెందిన పాల వ్యాపారి మల్లేష్ సరిత దంపతుల కుమారుడైన రామ్ చరణ్,తన వినూత్న ఆలోచనతో ఈ ప్రతిష్టాత్మక పథకానికి ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. విజ్ఞాన,సాంకేతిక (డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) నిర్వహిస్తున్న ఈ పథకం ద్వారా. పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఉంది. ఎంపికలో భాగంగా రామ్ చరణ్ సమర్పించిన వినూత్న ఆలోచన ఆధారంగా శాస్త్ర ప్రాజెక్ట్ లేదా మోడల్ రూపొందించేందుకు రూ.10,000 మొత్తాన్ని విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నారు. జాతీయ స్థాయి కార్యక్రమానికి తమ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ విజయం విద్యార్థుల్లో శాస్త్రీయ సృజనాత్మకతను పెంపొందించేందుకు పాఠశాల అందిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. రాబోయే జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ అండ్ ప్రాజెక్ట్ కాంపిటీషన్ (డి ఎల్ ఈ పి సి)లో కూడా రామ్ చరణ్ చురుకుగా పాల్గొని పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి ముప్పిడి రామ్ చరణ్‌తో పాటు గైడ్ టీచర్ కె. రాజేశ్వర్ (పీజీటీ ఫిజికల్ సైన్స్)ను పాఠశాల తరఫున అభినందించారు.



# విద్యార్థినులు,మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

**సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు**

**మహిళలు,విద్యార్థినిలు వేధింపులకు గురైతే షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో చట్టపరమైన చర్యలు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



విద్యార్థినులు,మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే భరోసా ఇచ్చారు . జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో ర్యాగింగ్,ఇవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్, మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఫిబ్రవరి నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 4 కేసులు, 6 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ. విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు. మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే



ప్రదేశాల్లో  అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656 425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.

# శాశ్వత అంగన్వాడీ భవనం ఏర్పాటుకు ఎమ్మెల్యే సహకారం కోరతా

4 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముద్రబోయిన పూలమ్మ

వాస్తవం : తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ 4 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రబోయిన పూలమ్మ గురువారం స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి సరదాగా పిల్లలతో కాలక్షేపం చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి పిల్లల చదువుల పట్ల చిత్తశుద్ధి ఉందని,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అంగన్వాడీ వ్యవస్థ పై,మహిళల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మందుల సామెలు ఆశీస్సులతో 4 వార్డు లో శాశ్వత అంగన్వాడీ భవనాన్ని నిర్మించడానికి ఎమ్మెల్యే సహకారం కోరాతనన్నారు. అనంతరం పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసి సెంటర్కు సంబందించిన సమస్యలను దృష్టిలో ఉంచు కొని తన వంతుగా సహాయంగా రెండు ఫ్యాన్లు అందజేశారు.తను ఎన్నికల క్షేత్రంలో ఓడినా ప్రజా సేవలో నిత్యం అందుబాటులో ఉంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ నిర్వాహకురాలు గి లకత్తుల కవిత,ఆయా రాములమ్మ,కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకురాలు ఏనగందుల శోభా,ముద్దంగుల యాదగిరి, సంపంగి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

**గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి**

**బిజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్లలో పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన**

**వాస్తవం ; సిరిసిల్ల**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డులో ఎలిగేటి రూపిక, కొండబత్తిని పందరి,కొయ్యాడ మానస ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటుండగా, జిల్లాకలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు.ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని సూచించారు. హౌసింగ్.మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంల్లో హౌసింగ్ పీడీ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి,అధికారులతో మాట్లాడారు. ఈపరిశీలన లో తహసీల్దార్ మహేష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

# సర్పంచ్ మల్లు గారి పద్మ

వాస్తవం : గంభీరావుపేట



మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం గంభీరావుపేట గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ సందర్శించి, వైద్యులు వైద్య సిబ్బంది ప్రజలకు అందించే సేవలను గురించి వివరంగా తెలుసుకుని ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు శ్రద్ధగా వైద్య సేవలు అందించాలని సిబ్బందిని కోరారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ పద్మ తెలుపగా, విద్యుత్ దీపాల కొరత సమస్యను వైద్య సిబ్బంది తెలుపగా వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నూతన పిహెచ్సి భవన నిర్మాణం ప్రారంభానికి అధికార ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడుతున్నామని, త్వరలో ప్రారంభ కార్యక్రమంకు ప్రయత్నిస్తున్నామని,ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్లు గారి పద్మ కోరారు.

## వైభవంగా శ్రీ పోచమ్మ బోనాల పండుగ

నేడే శ్రీ పెద్దమ్మ బోనాల పండుగ

వాస్తవం : చందుర్తి



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో గురువారం శ్రీ పోచమ్మ బోనాల పండుగ వైభవంగా నిర్వహించారు. ముదురాజ్ కులస్తులు ఐదేళ్లకోసారి శ్రీ పెద్దమ్మ దేవతలకి సిద్ధోగం నిర్వహించడం ఆనవాయితీ.ఈ క్రమంలో ముదిరాజ్ కులస్తులు ఇంటికోబోనంతో డప్పులచప్పులు దాయత మూల మంత్రోత్సవ్చరలు, దండకం, నృత్యాలతో బయలుదేరి శ్రీ పోచమ్మ తల్లి దేవాలయానికి తరలివచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు సమర్పించారు. బైండ్ల పూజారులు గొట్టె రామకృష్ణ, మనోహర్,బృందంతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.శుక్రవారం శ్రీ పెద్దమ్మ సిద్ధోగం నిర్వహించనున్నారు,శ్రీ పెద్దమ్మ తల్లికి మొక్కులు సమర్పించనున్నారు.శ్రీ పెద్దమ్మ బోనాల పండుగకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరుకానున్నారు.శ్రీ పెద్దమ్మ పండగ ఉత్సవాలకు ముదురు రాజ్ సంఘం ప్రతినిధులు, కులస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## అనుమతి లేకుండా స్టేజ్ ఏర్పాటు

# ముగ్గురిపై కేసు



వాస్తవం : కాటారం

ఫిబ్రవరి 19, 2026న కాటారం నుంచి మహదేవ్పూర్ వెళ్లే నేషనల్ హైవేపై ఎలాంటి అనుమతులు లేకుండా స్టేజ్ ఏర్పాటు చేసి శివాజీ జయంతి ఉత్సవాలు నిర్వహించడంతో ప్రజా రవాణాకు అంతరాయం ఏర్పడినట్లు కాటారం ఎస్సై ఆకుల శ్రీనివాస్ తెలిపారు. దాదాపు 8 గంటల పాటు హైవేపై స్టేజ్ ఏర్పాటు చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు.ఈ ఘటనపై ఉత్సవ ఆహ్వాన పత్రికలో పేర్కొన్న కమిటీ సభ్యుల్లో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.విచారణ అనంతరం ప్రజా రవాణాకు ఇబ్బందులు కలిగించిన ఇతర సభ్యులను కూడా కేసులో చేర్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు.కేసు నమోదు విషయంపై కొంతమంది వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై అలాగే ప్రజా రవాణాకు అంతరాయం కలిగించే వారిపై పోలీసు శాఖ చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని ఎస్సై ఆకుల శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## వరుస అగ్ని ప్రమాదాలతో

# భయాందోళనలో ప్రజలు.



వాస్తవం : రాజేంద్రనగర్

ఎండాకాలం ఇంకా మొదలుకాకముందే నగరంలో జరుగుతున్న వరుస అగ్ని ప్రమాదాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా గురువారం తెల్లవారుజామున మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని టింబర్ డిపో లో అగ్ని ప్రమాదం జరిగింది. ఎన్ హెచ్ ఓ కాలనీ లోని సుమిత్ టింబర్ డిపో లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున మంటలు వ్యాపించి దట్టమైన పొగ అలముకుంది. అంతేకాకుండా పక్కనే ఉన్న ప్లైవుడ్ గోడౌన్ కి కూడా ఈ మంటలు వ్యాపించాయి. టింబర్ డిపోలో పెద్ద మొత్తంలో ఉన్న కలప మంటలకు ఆహుతయింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలికి చేరుకున్నారు. మూడు ఫైర్ ఇంజన్లతో దాదాపు రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. గోదాంలో ఎవరు సిబ్బంది లేకపోవడంతో ఎలాంటి పనులు ఇష్టం జరగలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

# సాగర్ హైవేపై యాక్సిడెంట్

## వ్యక్తి మృతి కేసు నమోదు



**వాస్తవం : మాడుగుల**

మాడుగుల పోలీస్ స్టేషన్ కి చెందిన కానిస్టేబుల్ గెలమోని నరేష్, ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం గురువారం ఉదయం 10 గంటల సమయంలో దేవరకొండ ఏరియా ఆసుపత్రి నుంచి మాడుగుల పోలీస్ స్టేషన్ కి ఒక వ్యక్తి ఫోన్ చేసి ఎవరో గుర్తు తెలియని వ్యక్తిని ఉదయం 09:20 గంటల సమయములో 108 వాహనం ద్వారా దేవరకొండ ఏరియా హాస్పిటల్ కి తీసుకొని రాగా కోన ప్రాణముతో వుండి కొద్దిసేపటికి చనిపోయాడు ఇతనికి మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వాహనం టక్కరి ఇవ్వగా చనిపోయాడని 108 సిబ్బంది తెలియజేశారు 108 వాహన సిబ్బందిని సుదర్శన్ ను మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధి అయిన నాగార్జున సాగర్ హైవేపై హరిహర క్షేత్రం ఆలయానికి దగ్గర్లో ప్రమాదం అయినదని 108కు ఫోన్ రాగా నేను వెళ్లి ఆ గుర్తు తెలియని వ్యక్తిని దేవరకొండ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళినామని చెప్పారు సిద్దు అనే వ్యక్తి కాల్ చేశాడని మొదటి సిబ్బంది చెప్పారు చనిపోయిన వ్యక్తికి నుదుటి పై,ముఖంపై, ఛాతీ కింద, ఎడమ కాలుకు రక్త గాయాలైన అని డ్యూటీ డాక్టర్ తెలియజేశారు చనిపోయిన వ్యక్తిని పరిశీలించగా అతను కాషాయం రంగు గల ఫుల్ హాండ్ షర్టు, లుంగీ, టవల్, పొడువాటి జుట్టు గడ్డంతో ఉన్నాడు ఎత్తు 5.5 అడుగులు ముఖము కోల ముఖము అని ఫిర్యాదు చేసినాడు అట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మాడుగుల సిఐ వేణుగోపాల్ రావు తెలిపారు.

# ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన నిరంజన్‌కు సన్మానం



**వాస్తవం : రాజేంద్రనగర్**

మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఉన్న కే. నిరంజన్ గండిపేట మండల ఎంఈఓ గా పదవి బాధ్యతలు చేపట్టారు. గురువారం మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి మణికొండ ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓకు అభినందనలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎంతోమంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడిగా విద్యాబుద్ధులు నేర్పి నేడు మండల విద్యాధికారిగా ఆయన బాధ్యతలు చేపట్టడం సంతోషకర విషయం అని నరేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేస్తానని నిరంజన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి. రవి కాంత్ రెడ్డి, చిలుకూరి బీరప్ప, జొన్నాడ సిద్ధప్ప,శ్రీనివాస్ రెడ్డి,రాజేష్ పాల్గొన్నారు.

# ఎంపీడీవో కృష్ణ ప్రసాద్‌ను సన్మానించిన సర్పంచ్



**ఊకంటి మాధవి మధుకర్**

**శంకరపట్నం : వాస్తవం**

శంకరపట్నం మండలంలోని కాచాపూర్ గ్రామంలో జరుగుతున్న వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా పదోన్నతి పొందిన ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ను గురువారం సర్పంచ్ ఊకంటి మాధవి మధుకర్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు.అనంతరం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్ర ముఖ్యమన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం,నిధుల వినియోగం,ప్రజా సమస్యల పరిష్కారం,పారిశుధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించారు.ప్రజలతో సమన్వయం పెంపొందించుకుని పారదర్శకంగా పని చేయాలని సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రభాకర్,ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి,పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అందోల్‌లో 73 కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




**వాస్తవం : అందోల్**

అందోల్ మండలంలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వపరంగా మంజూరైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 73 చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో 73.8 లక్షల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసినట్లు అందోల్తాసిల్దార్ మధుకర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి తాసిల్దార్ మల్కా రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

## చెక్కులు పంపిణీ చేసిన ఆర్డీవో వెంకటేశ్వర్లు



**వాస్తవం : గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదీఖానాలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆర్డిఓ వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు,ఆయా గ్రామాల సర్పంచులు మల్లుగారి పద్మ,రాజ బోయిన అర్చన, లతిక, ఎల్లయ్య, ప్రశాంత్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ కుల సంఘానికి

# 10 డప్పులు అందజేత



**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలం నాగపెల్లి గ్రామం లో కీర్తిశేషులు రామని రమేష్ జ్ఞాపకార్థం వారి తమ్ముడైన రామిని గోపాలకృష్ణ నాగపెల్లి మాదిగ కులసంఘానికి 10 డప్పులు డొనేషన్‌గా అందజేశారు.ఈ ఉదార సహకారానికి కృతజ్ఞతగా సంఘం సభ్యులు రామిని గోపాలకృష్ణని శాలువాతో ఘనంగా సత్కరించారు.వారి సేవాభావం మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట

# సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వెంకటేష్



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వెంకటేష్ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం ఎల్లారెడ్డిపేట సీఐగా పనిచేస్తున్న శ్రీనివాస్ గౌడ్‌ను మల్టీ జోన్ ఐజీపీ కార్యాలయం, హైదరాబాద్‌కు బదిలీ చేసినట్లు తెలిసింది.ఇప్పటివరకు వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన వెంకటేష్‌ను ఎల్లారెడ్డిపేట సీఐగా నియమించారు.త్వరలోనే ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.ఎల్లారెడ్డిపేట సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని వెంకటేష్ తెలిపారు.